సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 137 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 05 అక్టోబర్ 2025 | పేజీలు : 4



## పుకార్లకు ఫుల్‌స్టాప్

4 లో



## ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ

- ఉమ్మడి పది జిల్లాల్లో 11 లక్షల ఎకరాల్లో సాగు
- టార్గెట్ రీచ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

3 లో



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు మాదే..

- మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా

**హైదరాబాద్, మన చౌరాస్తా :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడం ఖాయమని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్ఘాటించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎన్నికల మాదిరిగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ అధికార కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల మాదిరిగా తమ ప్రభుత్వం పని చేస్తోందని వ్యాఖ్యానించారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. ఎర్రగడ్డ డివిజన్‌లో రూ.2.16 లక్షలతో సీసీ రోడ్లకు, కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన చేశామని తెలిపారు. రూ.54 లక్షలతో మురుగు నీటి కాలువల పునరుద్ధరణకు శంకుస్థాపన చేశామని వెల్లడించారు. దీని పక్కన ఉన్న స్థలంలో ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రేపటి నుంచి పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. వాకింగ్ ట్రాక్, పిల్లల గేమ్స్ ఆడుకోవడానికి, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. జూబ్లీహిల్స్‌ని అభివృద్ధి చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్నారని నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి పొన్నం పేర్కొన్నారు.




2 లో

## 'ఎన్నికలకు పక్కా ఏర్పాట్లు చేయాలి'

wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల కోసం ఏకాశీల బిఈడి కాలేజ్, ఏబీవీ, VBIT కాలేజీల ను అలాగే జనగామ మండలం సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం కోసం స్థానిక గౌతమ్ మాడల్ స్కూల్ ను డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, సంబంధిత అధికారులతో కలిసి శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమాలకు అనుగుణంగా డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ లు ఉండాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద చేయాలిసిన ఏర్పాట్లు, వసతులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పోలీస్ బందోబస్తూ, రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. కార్యక్రమంలో జనగామ ఎంపీడీఓ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




## జర్నలిస్ట్ సుభాష్ గౌడ్‌కు ఘన నివాళి

**హనుమకొండ, మన చౌరాస్తా :** సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం హన్మకొండ బీమారం సదానందకాలనీ లోని డివిఆర్ గార్డెన్ లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా సుభాష్ గౌడ్ చిత్ర పటానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కాలేజ్ అధినేత బూర విద్యాసాగర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మార్క విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ లు బిఆర్ లెనిన్, చిలుముల సుధాకర్, తడక రాజ్ నారాయణ, గడ్డం కేశవమూర్తి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, పొగాకుల అశోక్, దొంతు నవీన్, వేణు, మచ్చిక అరుణ్, యాకన్న, సుభాష్, శ్రీనివాస్, జితేందర్, తిరుపతి, పవన్, ఆదర్శ్, రమేష్, అడ్వకేట్ బత్తిని రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ కల్పించండి సారూ...

రఘునాథపల్లి, మన చౌరాస్తా : జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ రాకపోవడంతో స్థానిక పోరులో ముందజంలో ఉందామనుకున్నా ఎస్సీలకు సర్పంచ్, వార్డ్ మెంబర్ ఆశావాహులను షాక్ కి గురిచేశాయి. 2001 జనాభా లెక్కల ప్రకారం 480 ఓట్లు ఎస్సీ కులస్తులు ఉండగా ఇందులోని 400 ఓట్లు కొందరి తప్పిదం వల్ల బీసీ కులంలో చూపించడంతో కోడూరు గ్రామ ఎస్సీలకు దాదాపు 40 సంవత్సరాలుగా రిజర్వేషన్ కలిసి రావడంలేదన్నారు. ఇందుకు గాను కోడూరు గ్రామ ప్రజలు పార్టీ లకు, కులాలకు అతీతంగా ఎమ్మార్వో , ఎంపీడీవో అధికారులను కలిసి చట్ట పరమైన సవరణలు చేసి ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యడ మల్లేశం, గ్రామ పెద్దలు శాగంటి సోమయ్య, బండ దేవదానం, శాగంటి పెద్ద సోమయ్య, చకట్యూరి యాదగిరి, జీడి సోమయ్య, బండ కృష్ణ, శాగంటి అంజయ్య, శాగంటి సోమయ్య, చింత ఏలియా, గుండె స్వామి, బండ సోమయ్య, జోగు గట్టయ్య, పూజారి మదన్మోహన్, గిరిగే భాస్కర్, సానిక చంద్రయ్య, సట్ల యాకమ్మ పాల్గొన్నారు.

## కుటుంబ వ్యవస్థను

# పరిరక్షించాలి

**హనుమకొండ, మన చౌరాస్తా :** కుటుంబ వ్యవస్థను పరిరక్షించాల్సిన బాధ్యత మహిళా పోలీసులపై అధికారులపై వుందని క్రైం ఏసీపీ సదయ్య మహిళా పోలీస్ స్టేషన్ 1 ఇన్స్ స్పెక్టర్ కు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా క్రైం ఏసీపీ శనివారం రంగంపేటలోని వరంగల్ మహిళా పోలీస్ స్టేషన్ 1 సందర్శించారు. తనిఖీల్లో భాగం స్టేషన్ సంబంధించిన రికార్ధులను పరిశీలించడంతో పాటు కేసులకు సంబంధించిన సిడి ఫైల్స్ లను పరిశీలించడంతో పెండింగ్ కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో కేసులు, నిందితుల అరెస్ట్ సంబంధించిన వివరాలను స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ సూర్యప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాఖపరమైన సమస్యలపై స్టేషన్ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ భార్య భర్తల మధ్య జరిగే గోడవలపై స్టేషన్ కు వచ్చే బాధితులకు సరైన కౌన్సిలింగ్ నిర్వహించి భార్య భర్త మధ్య సఖ్యతను కుదర్చడమే మన లక్ష్యం పనిచేయాలని, అలాగే మహిళా బాధితులకు సరైన రీతిలో న్యాయం కూడా అందించాలని ఏసీపీ తెలిపారు.






## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

**జనగామ, మన చౌరాస్తా :** శరన్నవరాత్రులు భక్తుల పూజలందుకున్న దుర్గామాతను భవానీ మాలదారులు ట్రాక్టర్ పై అలంకరించి అమ్మవారిని ఊరేగించారు. శనివారం పవిత్ర గోదావరిలో చిటకోడూరు డ్యాములో నిమజ్జనం చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట మీదుగా చౌరస్తా , నెహ్రూపార్క్, పాత బీట్ బజార్, రైల్వే స్టేషన్, గీతానగర్, వడ్లకొండ బై పాస్ మీదుగా శ్రీ విజయ దుర్గామాత అమ్మవారిని ఆలయ అర్చకులు ఆరాధ్య, దేవాలయ చైర్మెన్ పిట్టల సత్యం ఆధ్వర్యంలో భవానీ మాలదారులు భక్తులు భారీ ఊరేగింపులు నిర్వహించారు. ఉదయం నుండి మొదలైన ఊరేగింపు లో ఎండను సైతం లెక్క చేయకుండా భవానీ మాలదారులు అమ్మవారి డీజే పాటలతో కోలాటాలు ఆడుతుతూ నృత్యాలు చేస్తూ అమ్మవారిని శోభాయాత్రకు శోభను తెచ్చారు. అమ్మవారి డిజే పాటలకు నృత్యాలు, దాండియా కోలాటాలు ఆడడం దారిపోడవునా చూపరులను ఆకర్శించింది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి కొబ్బరి కాయాలు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం చిటకోడూరు డ్యాములో గోదావరి నీళ్లలో సాయంత్రం నిమజ్జనం చేశారు.. ఈ కార్యక్రమంలో భవానీ మాలదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ శిబిరానికి

# ముగ్గురి ఎంపిక

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి 10వ తెలంగాణ బెటాలియన్ ఆర్మీ వింగ్ నుండి బీహార్ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక నగరం మోహితరీ జిల్లాలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ జాతీయ సమైక్యత శిబిరంకు ముగ్గురు క్యాడేట్స్ వెళ్లినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ అరుణ డి హెచ్ రావు తెలిపారు. కళాశాలలోని శివ ప్రసాద్, కౌశిక్, నితీష్ శనివారం కాజీపేట నుంచి బయలుదేరారని ఈ క్యాంపు 06 అక్టోబర్ నుండి 17 అక్టోబర్ వరకు బీహార్, జార్ఖండ్ ఎన్సీసీ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో వీరు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ డైరెక్టర్ పరిధిలో ప్రతిభా కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. అభినందించిన వారిలో కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ సెక్రెటరీ వినయ్ కుమార్, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, అధ్యాపకులు ఉన్నారు.

## కలెక్టరేట్‌లో ఎన్నికల సహాయక కేంద్రం

**హనుమకొండ, మన చౌరాస్తా :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సహాయక కేంద్రంను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రం 24/7 పాటు పనిచేస్తుందని పేర్కొన్నారు. జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సహాయక కేంద్రం ఫోన్ నెంబర్ 7981975495 ను సంప్రదించాలని జిల్లా ప్రజలకు సూచించారు.



# ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ

- ఉమ్మడి పది జిల్లాల్లో 11 లక్షల ఎకరాల్లో సాగు
- టార్గెట్ రీచ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం, మన చౌరాస్తా :** దేశంలో ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ ఉండబోతోందని, ఉమ్మడి పది జిల్లాల్లో 11 లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలం ఉందని, ఈ టార్గెట్‌ను చేరుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫేడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్ల దమ్మపేట మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామ సమీపంలో తెలంగాణ ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కోటయ్య ఆయిల్ పామ్ గార్డెన్ లో ఆయిల్ పామ్ రైతు అవగాహనా మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫేడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరయ్యారు. సభ ప్రారంభంలో జంగా రాఘవ రెడ్డి మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాలలో 11 లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసిందని పేర్కొన్నారు. ఈ సభలో ఆలపాటిని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫార్మ్ రైతు ప్రెసిడెంట్ గా ప్రకటించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు రెండు లక్షల 70 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగులో ఉందని, రానున్న కాలంలో 11 లక్షల ఎకరాలు సాగు టార్గెట్ కు చేరుకునేందుకు ఈ మీటింగ్ రైతులకు ఉపయోగమని తెలిపారు. దేశవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం తక్కువగా ఉన్నందున తెలంగాణ కు ఆయిల్ పామ్ రైతులకు సువర్ణ అవకాశమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాకారంతో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఆయిల్ పామ్ సాగు శరవేగంగా ముందుకు వెళ్తుందన్నారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఆధునిక టెక్నాలజితో ఆయిల్ పాం ప్రాసెసింగ్ మిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వివరించారు. అయిల్ పామ్ సాగులో తెలంగాణ రాష్ట్ర విజయానికి పూర్తి క్రెడిట్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకే చెందుతుందని జంగా రాఘవరెడ్డి తెలిపారు. ఆయిల్ ఫామ్ రైతులకు అందుబాటులో ఉండేలా 11 జిల్లాలలో కొత్త ఫ్యాక్టరీలు నిర్మిస్తామని తెలిపారు. రైతులకు భరోసా కల్పించేందుకు, రాష్ట్ర సంఘం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, ప్రతి మెట్రిక్ టన్నుకు ఎఫ్‌ఎఫ్‌బీ రూ. 25,000 నుండి రూ. 30,000 వరకు కనీస హామీ ధర అమలు చేయించేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సత్తుపల్లి కొత్తగూడెం శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారు, మట్టా రాగమయి, కునంనేనిసాంబశివరావు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

## వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్, మన చౌరాస్తా :** జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి అంకిత్ కుమార్, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, శాంతిభద్రతలు (లా అండ్ ఆర్డర్), సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్‌పోస్టుల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు, రూట్ మ్యాప్ల తయారీ, రాజకీయ పార్టీల ప్రచారానికి అనుమతుల మంజూరు వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతలలో స్థానిక సంస్థలను, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని, మొదటి విడతలో 5 మండలాలు, రెండవ విడతలో 6 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. ఎన్నికల శాంతియుత నిర్వహణకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) ను కఠినంగా అమలు చేయాలని, జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి లైవ్ వెబ్ కాస్టింగ్, ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, ఎన్నికల సిబ్బందితో పాటు అదనంగా సిబ్బందిని నియమించి, ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ కల్పించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత పొరపాట్లు జరగకుండా బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరగాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ రామి రెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎంపిడిఓ లు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దుర్గా మాతకు ప్రత్యేక పూజలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ అంబేద్కర్ నగర్ 14 వ వార్డులో మైనారిటీ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి, శ్రీకాంత్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పది రోజుల పాటు అమ్మవారిని భక్తులు, వార్డు సభ్యులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు అమ్మవారి ఊరేగింపులో జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు గన్ను కార్తీక్, గుగ్గిళ్ళ శ్రీధర్, కమిటీ సభ్యులు మనోజ్, సామ అనిల్, ఆసర్ల సుభాష్, అభి, దేవరాజ్, తేజ, చందు, అఖిల్, సంతోష్ రాజ్, నాని, శ్రీకాంత్, సందీప్, మధు, కౌశిక్, ప్రసాద్ పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను గెలిపించుకోవాలని మాజీ జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం పాలకుర్తి మండలం లోని లక్ష్మీనారాయణ పురం,తీగారం ఎంపీటీసీ పరిధిలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి జెడ్పిటిసిలు ఎంపీటీసీలు విజయ భేరి మోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పుస్కూరి కళింగ రావు, జంపాల అంజయ్య,బెల్లి సోమయ్య,కటారి పాపారావు, శ్రీకాంత్ గౌడ్,కొమురయ్య, పరిశ రాములు గూడ దామోదర్,ప్రదీప్ పాల్గొన్నారు.



# రాహుల్‌కు ఎమ్మెల్యే నాగరాజు అభినందనలు

**హనుమకొండ, మన చౌరాస్తా :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని మామునూరు గ్రామానికి చెందిన గాలి విజయలక్ష్మి రవికుమార్ దంపతుల కుమారుడు గాలి రాహుల్ గ్రూప్ 1 లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించారు. శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు.










## ఓటీటీలోకి మిరాయ్

తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఫాంటసీ అడ్వెంచర్ 'మిరాయ్' బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు జియో హాట్‌స్టార్ తెలిపింది. కథేంటంటే: సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్ను పడుతుంది. అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక (శ్రియ). మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురుకానున్న ముప్పను ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి.



## పుకార్లకు ఫుల్‌స్టాప్

### నిశ్చితార్థం చేసుకున్న గీతాగోవిందం జంట

కొంతకాలంగా ప్రేమలో ఉన్న విజయ్ దేవరకొండ, రష్మిక త్వరలో వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఇరు కుటుంబాలు, కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో హైదరాబాద్‌లో వీరి నిశ్చితార్థం శుక్రవారం జరిగినట్లు సమాచారం. ఇరువురి కుటుంబాలు పెళ్లి ఏర్పాట్లలో నిమగమవుతుండగా, ఫిబ్రవరిలో ఈ జంట పెళ్లి పీటలెక్కబోతుందని విశ్వసనీయ సమాచారం. ప్రముఖ సినీ, రాజకీయ, వ్యాపార రంగానికి చెందినవారంతా ఆ వివాహ వేడుకలో పాల్గనే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండ, రష్మిక ఇప్పటికే కలిసి నటించిన గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల ద్వారా రొమాంటిక్ కెమిస్ట్రీతో మిలియన్ల అభిమానులను ఆకట్టుకున్నారు. అప్పట్నుంచి వీరి జంటపై అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన అటాచ్‌మెంట్ ఏర్పడిరది. ఇప్పుడు వీరి వివాహం అధికారికమవుతుందన్న వార్తతో సోషల్ మీడియాలో అభిమానులు ఆనందంతో మునిగిపోయారు.